క్లుప్తంగా

ఎస్‌బీఐ ఉద్యోగుల రక్తదానం



రక్తదానం చేస్తున్న ఎస్‌బీఐ ఉద్యోగులు

గూడూరు: పట్టణంలోని వివేకానంద రోడ్డులో ఉన్న ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్‌లో ఆదివారం ఆ సంస్థ ఉద్యోగులు రక్తదానం చేశారు. తారకనాథ్ వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం ఎస్‌బీఐ ఎస్‌యూఏసీ యూనియన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ కామ్రేడ్ తారకనాథ్ గొప్ప దార్శనికుడన్నారు. యూనియన్ కోసం ఆయన ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ ఎస్‌యూఏసీ యూనియన్ నాయకులు డీజీఎస్ కేవీఎస్ఎన్ మూర్తి, ఉపాధ్యక్షుడు వీవీ ప్రసాద్, రీజినల్ సెక్రటరీలు విజయ్ కుమార్, సుధీర్, హెచ్‌ఆర్ మేనేజర్ వివేక్, తదితరులు పాల్గొన్నారు.

ఉచితవైద్య శిబిరానికి విశేష స్పందన



వైద్యశిబిరంలో పాల్గొన్న వైద్యులు

సైదాపురం: మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఆదివారం లాస్య ఆర్థో స్కిన్ కేర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఉపసర్పంచ్ బి శివకుమార్ ప్రారంభించిన ఈ శిబిరంలో పలువురు రోగులకు పరీక్షలు చేసి, ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు గీతకుమార్, అంపాలి బత్తిని జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

గోమాతకు పూజలు



గోమాతకు పూజలు చేస్తున్న భక్తులు

నాయుడుపేటటౌన్: మండలంలోని భగవతి మల్లికాంబ ఆలయం వద్ద ఆదివారం గోమాతకు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన గోపూజ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, గోమాతకు పూజలు చేశారు. గూడూరు సుధీర్ రెడ్డి, ఆలయ చైర్మన్ అమాస వెంకట సుబ్బయ్య, మల్లికార్జున, రామనారాయణ పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ

దొరవారిసత్రం: పూలతోటమిట్టలోని ఎస్టీ కాలనీలో పిల్లలు, మహిళలకు ఆదివారం పీపుల్ వెల్ఫేర్, ఎడ్యుకేషన్ ట్రస్టు వితరణ చేసిన దుస్తులను తహసీల్దార్ గోపీనాథ్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ట్రస్టు అధ్యక్షుడు మల్లికార్జున రావు పాల్గొన్నారు.

నేడు నిషాన్

గూడూరు: పట్టణంలోని హజరత్ సయ్యద్ హాషిం హుస్సేనీ బాబా వారి గంధోత్సవం ఈ నెల 22వ తేదీ నుంచి జరగనున్న నేపథ్యంలో సోమవారం నిషాన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు దర్గా కమిటీ అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ తెలిపారు. దర్గాలో ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 22వ తేదీ చందనం సేవ, 24వ తేదీ గంధోత్సవం జరుగుతాయన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 19వ తేదీన నిషాన్ జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా దర్గా ఆవరణలో అన్నదానం నిర్వహించనున్నట్లు తెలిపారు. మగ్దూం, షాన్‌వాజ్, సందానీ బాషా, యస్దానీ తదితరులు పాల్గొన్నారు.

■ కిరీటం అల్లెయ్యది దక్కిలి మండలం కుప్పాయిపాళెం గ్రామం. గతంలో ఇతని కుమార్తెకు దివ్యాంగురాలు పింఛన్ వచ్చేది. ఒకే కార్డులో ఇద్దరి పేర్లు ఉండడంతో 60 ఏళ్లు నిండినా అల్లెయ్య వృద్ధాప్య పింఛన్ నోచుకోలేదు. అయితే ప్రస్తుత ప్రభుత్వం ఒకే కార్డులో దివ్యాంగులు, వృద్ధాప్య పింఛన్ అర్హులు ఉంటే మంజూరు చేయాలని జీఓ విడుదల చేసింది. దీంతో అతనికి సచివాలయం ద్వారా పింఛన్ మంజూరు అయ్యింది. దీంతో ఆయన సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



■ నరసనాయుడుపల్లెకు చెందిన నావూరు రాఘవమ్మకు ఈ ఏడాది జనవరిలో భర్త రవి అనారోగ్యంతో మృతి చెందాడు. వలంటీర్, సచివాలయ సిబ్బంది సహకారంతో కార్యాలయం చుట్టూ తిరగకుండానే వైఎస్సార్ బీమా పథకానికి దరఖాస్తు చేసుకోగా మే నెలలో ప్రభుత్వం నుంచి రూ.లక్ష ఆర్థిక సాయం అందుకుంది. అంతేగాక ఆమెకు వితంతవు పింఛన్ కోసం దరఖాస్తు చేసుకుంది. త్వరలో పింఛన్ కూడా అందుతోంది.



గ్రామ స్వరాజ్యం సాకారం

ప్రజల ముంగిటకే ప్రభుత్వ సేవలందించాలన్న సత్సంకల్పంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ సత్ఫలితాలనిస్తోంది. గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యం సచివాలయ వ్యవస్థ ద్వారా సాకారమైంది. ప్రజలు సులభతరంగా ప్రభుత్వ సేవలు అందుకుంటున్నారు. 2019 అక్టోబర్ 2న ప్రారంభమైన సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు అవసరమైన అన్ని రకాల సేవలూ క్షేత్రస్థాయిలో అందుతున్నాయి.

- సచివాలయ వ్యవస్థతో గడప గడపకూ ప్రభుత్వ సేవలు
- కష్టాలు తప్పాయని గ్రామీణుల ఆనందం



దక్కిలిలో నిర్మించిన నూతన సచివాలయం

దక్కిలి: సచివాలయ, వలంటీర్ల వ్యవస్థతో ప్రజలకు ప్రభుత్వ సేవలు అందుబాటులోకి వచ్చాయి. దీంతో ప్రజలు మండల కేంద్రం చుట్టూ ప్రదక్షిణలు చేయకుండా స్థానికంగానే తమ సమస్యలు పరిష్కరించుకుంటున్నారు. 50 ఇళ్లకు ఒకరు వలంటీర్ పని చేస్తుండడంతో ప్రభుత్వ పథకాలు ప్రజల ముంగిటే అందుతున్నాయి.

నాడు అలా...

సచివాలయ వ్యవస్థ అవిర్భవించక ముందు ప్రజలకు ఏ చిన్న పని చేసుకోవాలన్న మండల కార్యాలయం చుట్టూ తిరగాల్సి వచ్చేది. అంతేగాక వ్యయప్రయాసాలకోర్చాల్సి వచ్చేది. పింఛన్ పొందాలన్నా ఏళ్ల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉండేది. పింఛన్‌దారులకు సకాలంలో పింఛన్లు అందక అవస్థ పడేవారు. ఒక్కొక్క సమయంలో జన్మభూమి సభల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు పింఛన్ కోసం పడిగాపులు కాయాల్సిన పరిస్థితులుండేవి.

నేడు ఇలా...

సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచనతో రూపుదిద్దుకున్న సచివాలయ వ్యవస్థ ద్వారా సమస్యలు సకాలంలో పరిష్కారం కావడంతో పాటు అనేక సేవలు పల్లె ముంగిటకే అందుబాటులోకి వచ్చాయి. గతంలో సర్టిఫికెట్ల కోసం మండల కార్యాలయం, అధికారులు చుట్టూ తిరిగే వారు. నేడు ఆ పరిస్థితి లేదు. రోజుల వ్యవధిలోనే సర్టిఫికెట్లను పొందగలతున్నారు. సచివాలయవ్యవస్థతో సంక్షేమ, అవినీతి రహిత పారదర్శకంగా అమలు జరుగుతోంది. ఇక వలంటీర్ వ్యవస్థ ద్వారా పింఛన్‌దారులకు ఒకటో తేదీన ఉదయమే ఇంటికి వెళ్లి పింఛన్ అందిస్తున్నారు.

మండలం: దక్కిలి		
మొత్తం సచివాలయాలు	:	14
సచివాలయ ఉద్యోగులు	:	123
వలంటీర్లు	:	222
అందించిన సేవలు 36 వేలు		
అందుబాటులో ఉన్న సేవలు	:	543

అభివృద్ధి చెందాను



నాకు గత రెండేళ్లుగా వైఎస్సార్ చేయూత పథకం ద్వారా ఏటా రూ.18,750 నగదు అందుతోంది. ఆ నగదుతో నేను గొర్రెలు కొనుగోలు చేసుకుని, మేపుకుంటూ జీవనం సాగిస్తున్నాను. గతంలో నాకు జీవనం కష్టంగా ఉండేది. జగనన్న ప్రభుత్వం పథకాలు అందడంతో నేను ఆర్థికాభివృద్ధి సాధించాను. సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ఎప్పటికీ రుణపడి ఉంటాను. - మొలకల పోలమ్మ, కందలవారిపల్లె

అందుబాటులో సేవలు



రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థతో ప్రజలకు సేవలు అందుబాటులోకి వచ్చాయి. అర్హులైన ప్రతి ఒక్కరికీ సేవలు పారదర్శకంగా అందుతున్నాయి. సచివాలయాల ఉద్యోగులు పనితీరు, అక్కడ అందిస్తున్న సేవలను కూడా పరిశీలిస్తున్నాం. వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచిస్తున్నాం. - టీ ప్రసన్నకుమారి, ఎంపీడీఓ, దక్కిలి

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు



గ్రద్దగుంటలో ఎమ్మెల్యే కిలివేటికి గజమాలతో స్వాగతం పలుకుతున్న వైఎస్సార్‌సీపీ నేతలు

ఓజిలి: రాష్ట్రంలో కులాలు, మతాలు, పార్టీలు, వర్గాలకతీతంగా అర్హతే ప్రామాణికంగా పేదలకు సంక్షేమ ఫలాలు అందజేయడమే సీఎం జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. మండలంలోని గ్రద్దగుంట, కలివేల్ సెంటర్, పాపిరెడ్డికండ్రిగ, లక్ష్మీపురం కాలనీల్లో ఆదివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు వైఎస్సార్ సీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఆయన ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. డ్రైనేజీ, సీసీరోడ్డు తదితర సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే త్వరగతిన పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు జీ రవీంద్రరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎం వెంకటప్రసాద్, బీ సుధాకర్, పీ రవీందర్‌రెడ్డి, సర్పంచ్ రమణమ్మ, పీ వెంకటేశ్వర్లు, ఎం కృష్ణయ్య, శివ, రవి, రత్నయ్య, ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు మనవాలిలో..

మండలంలోని మనవాలిలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు జెడ్పీటీసీ సభ్యుడు జీ రవీంద్రారజు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు.

హోంగార్డులూ పోలీసుల్లో భాగమే



విశ్రాంత హోంగార్డును సత్కరిస్తున్న డీఎస్పీ

చిల్లకూరు: హోంగార్డులు కూడా పోలీసుల్లో భాగమేనని, పోలీస్ శాఖలో పలు విభాగాలున్నాయని, ఇందులో వారు ఓ విభాగమని గూడూరు డీఎస్పీ సూర్యనారాయణ అన్నారు. చిల్లకూరు పోలీస్ స్టేషన్‌లో 13 ఏళ్లుగా పని చేస్తున్న హోంగార్డు సుగుణమ్మ ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా ఆదివారం ఆమెకు అభినందన సభ, బదిలీ అయిన వారికి వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలకు డీఎస్పీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. డీఎస్పీ మాట్లాడుతూ హోంగార్డులు తమకు అప్పగించిన విధులను బాధ్యతగా నిర్వర్తిస్తారన్నారు. సీఐ దశరధరామారావు మాట్లాడుతూ ఏళ్ల కిందట చిల్లకూరులో తాను ఎస్‌ఐగా విధులు నిర్వహించిన సమయంలో కూడా సుగుణమ్మ విధి నిర్వహణలో బాధ్యతగా ఉండేదన్నారు. అనంతరం బదిలీపై వెళ్లిన మహిళా కానిస్టేబుళ్లు సంపూర్ణమ్మ, కీర్తి, హెడ్ కానిస్టేబుల్ రసూల్‌సాహెబ్, రమణయ్య, తదితరులను సత్కరించారు. ఎస్ గోపాల్ పాల్గొన్నారు.

సత్ ప్రవర్తనతో మెలగాలి

పలు నేరాలతో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరూ సత్ ప్రవర్తన కలిగి మసలుకోవాలని గూడూరు డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి సూచించారు. చిల్లకూరు పోలీస్ స్టేషన్‌లో ఆదివారం మండలంలోని రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు.

నేడు మంద కృష్ణ మాదిగ రాక

సైదాపురం: మండల కేంద్రంలో సోమవారం జరిగే సన్నాహక సభకు ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు మంద కృష్ణ మాదిగ హాజరవుతారని ఆ సమితి నియోజకవర్గ నాయకులు సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. సైదాపురం కూడలిలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, డాక్టర్ బాబు జగజ్జీవన్‌రాం విగ్రహాల వద్ద జరిగే సన్నాహక సభలో మంద కృష్ణ మాదిగ పాల్గొని ప్రసంగిస్తారన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

వైభవంగా అగ్నిగుండ ప్రవేశం



మాత పరమేశ్వరి ఆలయ ఆవరణలో సిద్ధం చేసిన అగ్నిగుండం



మాత పరమేశ్వరి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

నాయుడుపేటటౌన్: పట్టణంలోని ఎస్ఎస్ఆర్ కాలనీలో ఉన్న మాతపరమేశ్వరి కొలుపులో భాగంగా చివరి రోజైన ఆదివారం భక్తులు భక్తిశ్రద్ధలతో అగ్నిగుండ ప్రవేశం కార్యక్రమం నిర్వహించారు. ఆలయం వద్ద అమ్మవారి ప్రతిమతో పెద్ద ఎత్తున ముగ్గులు వేశారు. అమ్మవారికి విశేషాలంకరణ చేశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. నాయుడుపేట పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన పలువురు భక్తులు ఆలయం వద్ద పొంగళ్లు పెట్టి, నైవేద్యం సమర్పించారు. రాత్రి అమ్మవారి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం గోపాల్, ఎన్ నాగరాజు, ఏ చెంచయ్య, ఎస్ఎస్ శ్రీనివాస్ జెమిని, మునుస్వామి పాల్గొన్నారు.

ఇరువర్గాల దాడి.. ఇద్దరికి గాయాలు

సూళ్లూరుపేట : పట్టణంలోని రాఘవయ్యపేటలో రెండు వర్గాల మధ్య శనివారం సాయంత్రం జరిగిన దాడుల్లో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉండడంతో నెల్లూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పోలీసుల కథనం మేరకు.. కట్టబోయిన వెంకటేష్, వేమనబోయిన రాకేష్ అనే ఇద్దరి మధ్య రెండేళ్ల క్రితం ఘర్షణ జరిగింది. అప్పటి నుంచి కోర్టులో కేసు జరుగుతోంది. తాజాగా వెంకటేష్ తమ్ముడు సునీల్‌కి రాకేష్ వర్గానికి చెందిన అరవింద్‌తో వివాదం ఏర్పడడంతో పరస్పరం దాడులకు పాల్పడ్డారు. ఈ దాడిలో వెంకటేష్‌కు తీవ్రగాయాలయ్యాయి. ఇరువర్గాల ఫిర్యాదులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రవికుమార్ తెలిపారు. గాయపడిన వెంకటేష్ ఆరోగ్య పరిస్థితిని కూడా సమీక్షిస్తున్నామని వెల్లడించారు.

ఆటోని ఢీకొన్న లారీ : 8 మందికి గాయాలు

తడ : మండలంలోని పెద్ద పన్నంగాడు వద్ద ఆదివారం ఆటోని లారీ ఢీకొనడంతో 8 మంది గాయపడ్డారు. ఎస్‌ఐ జేపీ శ్రీనివాసరెడ్డి కథనం మేరకు.. ఆరంబాకం నుంచి గుమ్మిడిపూండికి ప్రయాణికులతో వెళుతున్న ఆటో రోడ్డు పక్కన ఆపి ఉండగా చెన్నై వెళుతున్న లారీ వెనుక నుంచి ఢీకొంది. ఈ ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న నొచ్చుకుప్పానికి చెందిన డ్రైవర్ బాబుతోపాటు హంస, సెల్వ, ఆరంబాకానికి చెందిన కల్పన, రామాపురం పంచాయతీ వెంకటాద్రి పాళెం గ్రామానికి చెందిన శాంతి, నిరోష, రామాపురం కుప్పానికి చెందిన అంజేలు, దినేష్ గాయపడ్డారు. క్షతగాత్రులను గుమ్మిడిపూండిలోని ఆస్పత్రికి తరలించారు. వీరిలో శాంతి, కల్పన, హంస పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం చెన్నైకు తీసుకెళ్లినట్లు ఎస్‌ఐ వివరించారు.

భార్య పై భర్త దాడి

దక్కిలి: మాయ మాటలు చెప్పి తీసుకెళ్లి భార్యపై భర్త దాడి చేసి గాయపరిచిన సంఘటన దక్కిలి మండలం దగ్గవోలు సమీపంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు కథనం మేరకు.. గూడూరు రూరల్ మండలం నెర్నూరు గొల్లపల్లె ఎస్టీ కాలనీకి చెందిన బండి విజయమ్మ అలియాస్ శాంతమ్మ, ఆమె భర్త చెంచురత్నం దంపతులు మధ్య కొంత కాలంగా గొడవలు చోటు చేసుకోవడంతో చెంచురత్నం, ఆమెను వదలి, సైదాపురం మండలం పాలూరులో నివాసం ఉంటున్నాడు. ఈ క్రమంలో భర్త చెంచురత్నం ఆదివారం మధ్యాహ్నం తన భార్య విజయమ్మ వద్దకు వచ్చి మాయ మాటలు చెప్పి తనతో పా టు దక్కిలి మండలం దగ్గవోలు సబ్‌స్టేషన్ వద్దకు తీసుకెళ్లి, దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. అనంతరం ఆమెను దగ్గవోలు ఆర్‌అండ్‌బీ రోడ్డు పక్కన ఉన్న ముళ్లపొదలు వేసి, వెళ్లాడు. ముళ్లపొదల్లో మనిషి మూలుగుతున్న శబ్దం వినిపించడంతో స్థానికులు అక్కడికి వెళ్లి పరిశీలించగా తీవ్ర గాయాలు పాలైన మహిళ ఉండడాన్ని గుర్తించి, పోలీసులకు సమాచారం అందజేశారు. గాయపడిన మహిళను వెంకటగిరి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ నాగరాజు తెలిపారు.

గూడూరు జనరిక్ మెడికల్స్
(A Unit of Indian Red Cross Society)

10వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

నిరంతరం ప్రజల సేవలో 10 సంవత్సరాలు పూర్తి చేసుకొని 11వ సంవత్సరంలోకి దిగ్విజయంగా అడుగిడిన శుభసందర్భంగా మాకు సహకరించిన కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, మా డిస్ట్రిబ్యూటర్లకు ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు

గూడూరు జనరిక్ మెడికల్స్
యాజమాన్యం & సిబ్బంది

జనరల్ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా నా కక్షిదారు అయిన వల్లంకొండ సురేష్ S/o సుబ్బారావు, కుమ్మరి వీధి, గూడూరు కాపురస్తుడు ఇచ్చిన సంజాయిషీ మేరకు నా కక్షిదారు గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో లింగంగుంట వెంకటరమణబాబు S/o సుందరరామయ్య, ICS రోడ్డు, గూడూరు అను వారిపై ప్రోనోట్ బాకీ రాబట్టుకొను నిమిత్తం O.S.No: 379/2022 దావా వేసి సదరు దావాలో I.A.No: 480/2022 నందు షెడ్యూలు దాఖలా ఆస్తిని జప్తు గావించి ఉన్నారు. సదరు ఆస్తి జప్తులో ఉన్నప్పటికీ సదరు లింగంగుంట వెంకటరమణబాబు షెడ్యూలు దాఖల ఆస్తిని అమ్మివేయాలనే ప్రయత్నం చేయుచున్నారని తెలియుచున్నది. ఎవరైన సదరు ఆస్తిని కొనుగోలు చేసిన యెడల అది చెల్లనేరదు. కావున ఎవరు గాని కొనుగోలు చేయకూడదని తెలియజేయడమైనది.

షెడ్యూలు

(SPSR Nellore) Tirpuati District, Gudur Registration District, Sullurpet Sub - Registration, Sullurpet Municipality, Vatrapalem area **S.No.27/1A1, Ac. 0-48, S.No.27-E1, Ac.6-00, S.No.27-E2, Ac.2-00, S.No.28-2, Ac.2-00** total extent of **Ac.10-48** out of the said extent layout plan in the name of **GREEN FIELDS-2** in **S.No.27-E1** and **S.No.27-E2 'A' Block, Plot No.138, 49.23** ankanams of site situated within the following boundaries :- **East** : 33 feet layout Road, **South** : Plot No.139, **West** : Plot No.137 of A.Chandrasekhar, **North** : 40 feet layout Road.

T.రఘురామిరెడ్డి
అడ్వకేటు, గూడూరు

జనరల్ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా నా కక్షిదారు అయిన వల్లంకొండ వెంకట సతీష్‌కుమార్ @ సతీష్ S/o రమణరావు, బజార్ వీధి, గూడూరు కాపురస్తుడు ఇచ్చిన సంజాయిషీ మేరకు నా కక్షిదారు గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో లింగంగుంట వెంకటరమణబాబు S/o సుందరరామయ్య, ICS రోడ్డు, గూడూరు అను వారిపై ప్రోనోట్‌ల బాకీ రాబట్టుకొను నిమిత్తం **O.S.No: 378/2022** దావా వేసి సదరు దావాలో **I.A.No: 478/2022** నందు షెడ్యూలు దాఖలా ఆస్తిని జప్తు గావించి ఉన్నారు. సదరు ఆస్తి జప్తులో ఉన్నప్పటికీ సదరు లింగంగుంట వెంకటరమణబాబు షెడ్యూలు దాఖల ఆస్తిని అమ్మివేయాలనే ప్రయత్నం చేయుచున్నారని తెలియుచున్నది. ఎవరైన సదరు ఆస్తిని కొనుగోలు చేసిన యెడల అది చెల్లనేరదు. కావున ఎవరు గాని కొనుగోలు చేయకూడదని తెలియజేయడమైనది.

షెడ్యూలు

(SPSR Nellore) Tirpuati District, Gudur Registration District, Sullurpet Sub - Registration, Sullurpet Municipality, Vatrapalem area **S.No.27-E1, Ac. 6-00, S.No.27-E2, Ac.2-00, S.No.28-2, Ac.2-00** total extent of **Ac.10-00** out of the said extent layout plan in the name of **GREEN FIELDS-2 in S.No.27-E1 and S.No.27-E2 'A' Block.**

ITEM NO 1:- Plot No 14, 28.42 Ankanams of site situated within the following boundaries:- **East** : 40 feet Layout Road, **South** : Compound Wall, **West** : Plot No.13, **North** : Plot No.15

ITEM NO 2:- Plot No 15, 28.42 Ankanams of site situated within the following boundaries:- **East** : 40 feet Layout Road, **South** : Plot No.14, **West** : Plot No.12, **North** : Plot No.16

ITEM NO 3:- Plot No 16, 28.42 Ankanams of site situated within the following boundaries:- **East** : 40 feet Layout Road, **South** : Plot No.15 **West** : Plot No:11, **North** : Plot No: 17 of Nandigam Nirmala

T.రఘురామిరెడ్డి
అడ్వకేటు, గూడూరు

అంత్యక్రియలు



శ్రీ వల్లూరు జగన్ మోహనరావు (సత్యం నాయుడు) గారు

18వ తేది హైదరాబాద్ లో స్వర్గస్థులైనారని తెలుపుటకు చింతిస్తున్నాము

అంత్యక్రియలు

19వ తేది సోమవారం ఉదయం 10 గంటలకు సైదాపురం మండలం, కృష్ణారెడ్డి పల్లె తాతయ్య స్వామి ఆశ్రమం నుండి జరుగును.

ఇట్లు, భార్య
వసుమతమ్మ (తాతయ్య స్వామి)
మరియు కుటుంబ సభ్యులు

డాక్టరేట్ ప్రదానం



వేముల రజని

నాయుడుపేట: నెల్లూరులోని విక్రమసింహపురి వర్సిటీలో బయోటెక్నాలజీలో పరిశోధనలు చేసిన పట్టణంలోని ఎల్‌ఏ సాగరం ఏరియాకు చెందిన వేముల రజనికి డాక్టరేట్ ప్రదానం చేశారు. ఆమె బయోటెక్నాలజీ విభాగం అధ్యాపకులు కిరణ్మయి పర్యవేక్షణలో పరిశోధనలు చేసి గ్రంథాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించారు. డాక్టరేట్ అందుకున్న రజనీని అధ్యాపకులు తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు, స్నేహితులు అభినందించారు.

ఎమ్మార్పీఎస్ సభను విజయవంతం చేయండి

వెంకటగిరి: సైదాపురంలో సోమవారం నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్ సన్నాహకసభకు అధిక సంఖ్యలో తరలివచ్చి, విజయవంతం చేయాలని ఆ సమితి వెంకటగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి పల్లిపాటి రవిమాదిగ, పట్టణ అధ్యక్షుడు కె మణి, ఉపాధ్యక్షుడు ఎల్ కృష్ణయ్య, కార్యదర్శి పి పెంచలయ్య మాదిగ ఆదివారం ఓ సంయుక్త ప్రకటనలో కోరారు.

21న ఉచిత కంటి వైద్యశిబిరం

నాయుడుపేటటౌన్: మండలంలోని భగవతి మల్లికాంబ ఆలయం వద్ద ఈ నెల 21 తేదీన ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ అమాస రామనారాయణ ఆదివారం తెలిపారు. చెన్నైకు చెందిన శంకర నేత్రాలయ వైద్యుల సౌజన్యంతో బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటకు వరకు ఉచిత కంటి వైద్య శిబిరం జరుగుతుందన్నారు. శిబిరానికి వచ్చే వారు ఆధార్ కార్డు, ఫోన్ నంబర్లను విధిగా తీసుకు రావాలన్నారు. కంటి రోగులకు పరీక్షలు చేసి, అవసరమైన వారిని చెన్నైకు తరలించి, ఉచితంగా శస్త్రచికిత్సలు చేస్తారన్నారు.

కండలేరులో 25.174 టీఎంసీల నీరు

రాపూరు: కండలేరు జలాశయంలో ఆదివారం నాటికి 25.174 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు జలాశయం ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్‌రెగ్యులేటర్ నుంచి సత్యసాయి గంగ కాలువకు 2,200 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 50, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 80, లోలెవల్ స్లూయిస్‌కు 120 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

బాలాయపల్లి ఎంఈఓగా బీరం ప్రదీప్‌కుమార్



ప్రదీప్‌కుమార్

వెంకటగిరిరూరల్(బాలాయపల్లి): బాలాయపల్లి మండలం ఎంఈఓగా నిడిగల్లు జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బీరం ప్రదీప్‌కుమార్ నియమితులయ్యారు. నెల్లూరులో జెడ్పీ సమావేశ మందిరంలో ఆదివారం ఆర్‌జేడీ మువ్వా రామలింగం, డీఈఓ గంగాభవానీ ఆధ్వర్యంలో హెచ్‌ఎంల ఉద్యోగోన్నతి కౌన్సెలింగ్‌లో తనకు ఎంఈఓగా ఉద్యోగోన్నతి లభించినట్లు బీరం ప్రదీప్‌కుమార్ తెలి పారు. సోమవారం ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించనున్నట్లు తెలిపారు. మండలంలో విద్యాభివృద్ధికి కృషి చేస్తా నని ఆయన చెప్పారు. ఈ నేపథ్యంలో ఆయనకు బాలాయపల్లి మండలంలోని పలువురు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

సామాజిక సేవతో సంతృప్తి

గూడూరు: సామాజిక సేవా కార్యక్రమాలతో సంతృప్తి కలుగుతుందని ప్రముఖ వైద్యులు జనార్దన్‌రెడ్డి, రోహిణి పేర్కొన్నారు. స్థానిక డీఎస్‌ఆర్ కమ్యూనిటీ హాల్లో డాక్టర్ సీఆర్ రెడ్డి ఆసరా కార్యక్రమం ద్వారా సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పేద రెడ్డి సామాజిక వర్గీయులకు సరుకులను అందజేశారు. అలాగే రోటరీ క్లబ్ గూడూరు వెస్ట్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్‌లో ప్రవేశం పొందడానికి ఓ పేద విద్యార్థినికి ప్రముఖ వైద్యుడు జనార్దన్‌రెడ్డి, రోహిణిల చేతుల మీదుగా రూ 10 వేల ఆర్థిక సాయం అందజేశారు.